వెహికల్ ట్రాన్స్ పోర్ట్ పేరుతో చోరీలు

- అంతర్రాష్ట్ర ముఠాలోని ఒకరి అరెస్టు
- రెండు కార్లు స్వాధీనం
- వెల్లడించిన మట్టెవాడ ఇన్ స్పెక్టర్

05

www.aksharadarbar.com
సోమవారం 29, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :149 | పేజీలు : 05 | వెల : 05

పంచాయతీపై యువత గురి!

- రంగంలోకి దిగేందుకు అనేకమంది ఆసక్తి...
- సామాజిక సేవా కార్యక్రమాలతో జనంతో మమేకం...
- నోటిఫికేషన్ కోసం ఆత్రుతగా ఎదురు చూపులు
- గ్రామాభివృద్ధికి ఇదొక మంచి అవకాశం...

03

ఉన్న ఊరు కన్నతల్లి లాంటిందని చెబుతుంటారు. పుట్టిన ఊరుకు ఉపకారం చేయాలని భావిస్తుంటారు కొందరు. గతంలో సర్పంచ్ పదవిలో ఎక్కువ మంది నలబై సంవత్సరాలకు పైబడిన వారు మాత్రమే ఉండేవారు. ఎవరైనా యువకులు పోటీ చేయాలని భావించినా ఇంకా నీకు సమయం ఉంది.. ఇప్పుడే వద్దు అనేవారు. కానీ ప్రస్తుతం ట్రెండు మారింది. గ్రామంలో సర్పంచ్ గిరి చేయాలని యువతతరం ఎంతో ఆసక్తి కనబరుస్తోంది. కేసముద్రం మండలంలోని చాలా గ్రామాల్లో యువత సర్పంచులుగా పదవుల్లో బాధ్యతలు చేపట్టారు. తాజాగా మరికొంత మంది యువత ఉప సర్పంచులుగా, వార్డ్ సభ్యులుగా ఉన్నారు. వీరు సైతం ఈ పదవిని అలంకరించేందుకు సిద్ధమవుతుండడం ప్రస్తుతం సర్పంచ్ పదవికి ప్రాధాన్యత సంతరించుకుంది. సర్పంచులుగా ఎన్నికైతే ఊరికి చేయాల్సిన అభివృద్ధిపై యువత ప్రచారం చేయడంతో జనం వారికే ఆకర్షితులవుతున్నారు. రానున్న నోటిఫికేషన్ పట్ల ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

– అక్షర దర్బార్/కేసముద్రం

రేపే విడుదల

రెండో విడత రైతు రుణమాఫీ ప్రారంభానికి ఏర్పాట్లు

- రూ.లక్షన్నరలోపు రుణాలు గల ఆరు లక్షల మంది రైతులకు లబ్ధి
- రూ. 7 వేల కోట్లు అకౌంట్లలోకి జమ చేయనున్న ప్రభుత్వం
- అసెంబ్లీ ఆవరణలో నిధులు విడుదల చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి
- జిల్లాస్థాయిలో కలెక్టరేట్లలో రైతులతో కార్యక్రమం
- ఈనెల 18న తొలి విడతలో పదకొండున్నర లక్షల మందికి ఆరు వేల కోట్లు మాఫీ
- ఆతృతగా ఎదురుచూస్తున్న అన్నదాతలు

మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరుగ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతు రుణమాఫీ. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రూ.లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. మొదటి విడతగా ఈనెల 18న రూ.లక్షలోపు రుణాలు తీసుకున్న రైతుల ఖాతాల్లోకి సీఎం రేవంత్ రెడ్డి నిధులు విడుదల చేశారు. రేపు (మంగళవారం) రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి రెండో విడత రుణమాఫీని ప్రారంభించి రైతుల అకౌంట్లలోకి నిధులు విడుదల చేయనున్నారు. రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర లోపు గల ఆరు లక్షల మంది రైతులకు సంబంధించి రూ. 7 వేల కోట్లు మాఫీ చేయనున్నారు. గతంలో రూ.లక్ష వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం సుమారు పదకొండున్నర లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగస్టు 15 నాటికి మొత్తం రెండు లక్షల రుణాలు రైతుల తరపున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించనుంది. ఈ నేపథ్యంలో రెండో విడత రుణమాఫీ కోసం అన్నదాతలు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

బిరబిరా కృష్ణమ్మ..

- శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తిన అధికారులు
- సాగర్‌కు 82 వేల 738 క్యూసెక్కుల నీరు విడుదల

04

జగదీశ్వర్ రెడ్డి Vs కొమటిరెడ్డి

- జగదీశ్వర్ రెడ్డిపై హత్య, చోరీ కేసులున్నాయన్న వెంకట్ రెడ్డి
- నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానన్న జగదీశ్వర్ రెడ్డి
- నిరూపించకపోతే రాజీనామా చేస్తానన్న కొమటిరెడ్డి
- అసెంబ్లీలో ఇద్దరి మధ్య మాటల తూటాలు

04

సోమవారం
29.07.2024
వరంగల్
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

రేపే విడుదల

- రెండో విడత రైతు రుణమాఫీ ప్రారంభానికి ఏర్పాట్లు
- రూ.లక్షన్నరలోపు రుణాలు గల ఆరు లక్షల మంది రైతులకు లబ్ధి
- రూ. 7 వేల కోట్లు అకౌంట్లలోకి జమ చేయనున్న ప్రభుత్వం
- అసెంబ్లీ ఆవరణలో నిధులు విడుదల చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి
- జిల్లాస్థాయిలో కలెక్టరేట్లలో రైతులతో కార్యక్రమం
- ఈనెల 18న తొలి విడతలో పదకొండున్నర లక్షల మందికి ఆరు వేల కోట్లు మాఫీ
- ఆతృతగా ఎదురుచూస్తున్న అన్నదాతలు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరుగ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతు రుణమాఫీ. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రూ.లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. మొదటి విడతగా ఈనెల 18న రూ.లక్షలోపు రుణాలు తీసుకున్న రైతుల ఖాతాల్లోకి సీఎం రేవంత్ రెడ్డి నిధులు విడుదల చేశారు. రేపు (మంగళవారం) రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి రెండో విడత రుణమాఫీని ప్రారంభించి రైతుల అకౌంట్లలోకి నిధులు విడుదల చేయనున్నారు. రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర లోపు గల ఆరు లక్షల మంది రైతులకు సంబంధించి రూ. 7 వేల కోట్లు మాఫీ చేయనున్నారు. గతంలో రూ.లక్ష వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం సుమారు పదకొండున్నర లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగస్టు 15 నాటికి మొత్తం రెండు లక్షల రుణాలు రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించనుంది. ఈ నేపథ్యంలో రెండో విడత రుణమాఫీ కోసం అన్నదాతలు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

తొలి విడతలో ఇలా...

ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6 వేల కోట్లు జమ చేశారు. నిధులు విడుదల కావడంతో తెలంగాణలో లబ్ధిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తున్న సంగతి తెలిసిందే. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని స్పష్టంచ ేసింది. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ కుండబద్దలు కొట్టారు. సెప్టెంబర్ 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులు బాటు కల్పించారు.

రైతుల అకౌంట్లలో జమ..

రేపు రెండో విడత రైతు రుణమాఫీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రెండో విడతలో లక్షన్నర వరకు రుణాలు మాఫీ చేయనున్నట్లు వెల్లడించింది. అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసి రైతుల అకౌంట్లలోకి నిధులు విడుదల చేయనున్నారు. అనంతరం రైతు రుణ మాఫీపై అసెంబ్లీలో చర్చ పెట్టేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. ఈక్రమంలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ కలెక్టరేట్లలో అర్హులైన రైతులతో అట్టహాసంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనను న్నారు. కాగా, ఆగస్టు 15లోపు మూడో విడతలో రూ. 2 లక్షల రుణమాఫీ చేయనున్నారు. మూడో విడతగా రూ.లక్షన్నర నుంచి రూ. 2 లక్షల వరకు రుణాలు తీసుకున్నవారికి లబ్ధి చేకూరనుంది. ఈ నేపథ్యంలో మూడో విడత రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 2 నుంచి 14 వరకు తాను విదేశీ పర్యటనకు వెళ్తున్నానని వెల్లడించారు. తాను తిరిగి వచ్చిన తర్వాతే 2 లక్షల రుణమాఫీ చేస్తామంటూ కల్వకుర్తిలో కాంగ్రెస్ దివంగత నేత జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. సీఎం ప్రకటనతో మూడో విడత రుణమాఫీ కొంత ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

దేశం పద్మ వ్యూహంలో చిక్కుకుంది

- బీజేపీపై నిప్పులు చెరిగిన రాహుల్ గాంధీ

అక్షరదర్బార్, ఢిల్లీ: బీజేపీ హయాంలో దేశంలో భయానక వాతావరణం నెలకొందని.. రైతులు, మహిళలు, యువత అంతా భయపడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. సోమవారం లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బడ్జెట్‌పై ప్రసంగం సందర్భంగా బీజేపీపై నిప్పులు చెరిగారు. మహాభారతాన్ని ఉదాహరణగా తీసుకుని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'వేల ఏళ్ల క్రితం హర్యానాలోని కురుక్షేత్రలో పద్మవ్యూహంలో అభిమన్యుడిని ట్రాప్ చేసి చంపారు. చక్రవ్యూహం లోపల హింస, భయం కారణంగా అభిమన్యుడు చనిపోయాడు. 21వ శతాబ్ధంలో పద్మవ్యూహం లాంటి కమలం పార్టీ రూపంలో దేశంలో అధికారంలో ఉంది. రైతులు, కార్మికులు, మహిళలు, యువత ఇలా అన్ని వర్గాలనూ బీజేపీ భయపెడుతోంది. అప్పుడు ఆరుగురు పద్మవ్యూహాన్ని కంట్రోల్ చేశారు. ఇప్పుడు మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ వంటి వారు కంట్రోల్ చేస్తున్నారు.' అంటూ రాహుల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతదేశాన్ని బంధించిన 'చక్రవ్యూహం' మూడు శక్తులను కలిగి ఉందని రాహుల్ చెప్పారు. అవి గుత్తాధిపత్య పెట్టుబడి, ఆర్థిక శక్తి కేంద్రీకరణ, సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలని పేర్కొన్నారు. ఈ మూడు కలిసి 'చక్రవ్యూహం'లో ఉన్నాయని అవి దేశాన్ని నాశనం చేశాయని ఆరోపించారు. అగ్నివీర్‌లను సైతం కేంద్రం మోసం చేస్తోందని విమర్శించారు. వారి పింఛను కోసం బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదని రాహుల్ దుయ్యబట్టారు. కరోనా సమయంలో మధ్యతరగతి ప్రజలంతా ప్రధాని చెప్పినట్లు చేశారు. ఈ బడ్జెట్‌లో మధ్యతరగతి వారిపై అదనపు భారం వేశారు. వారికి ఎలాంటి లబ్ధి కలిగించలేదు. మా హయాంలో నిబంధనలు సడలించి రైతులకు రుణమాఫీ చేశాం." అని రాహుల్ చెప్పారు.

అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్ కు సన్మానం

అక్షర దర్బార్, కార్పొరేషన్: వరంగల్ మహా నగర పాలక సంస్థలో అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్ గా పనిచేస్తున్న భానోతు వెంకన్న నాయక్ వరంగల్ బల్దియా నుంచి జిహెచ్ఎంసికి పదోన్నతిపై బదిలీ కావడంతో గ్రేటర్ వరంగల్ లోని గోర్ బంజారా సంఘాలు శాలువాతో గజ మాలతో ఘనంగా సత్కరించారు. ఆదివారం హనుమకొండలోని జీఎస్ కన్వెన్షన్ హాల్ లో గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు సీతారాం నాయక్ మాట్లాడుతూ... సిటీ ప్లానర్ వెంకన్న నాయక్ తన వృత్తిని దైవంగా భావించి విశిష్ట సేవలు అందించారని, గోర్ బంజారా జాతికి సైతం సేవలు అందిస్తూ, జాతి సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచస్థాయికి తీసుకెళ్తున్నారని అన్నారు. సన్మాన గ్రహీత అడిషనల్ చీఫ్ సిటి ప్లానర్ భానోత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ... ఎక్కడ పుట్టి పెరిగినా బంజారా జాతి సంప్రదాయాలను మరిచిపోకూడదని, గోర్ బోలిని, సీత్ల, తీజ్ పండగలను ప్రపంచంలోని అగ్రదేశాల్లో ఉద్యోగరీత్యా స్థిరపడిన వారు సైతం జరుపుకొని తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాగ్యానాయక్, రాష్ట్ర తహసిల్దార్ ల సంఘం ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ చౌహన్, గోర్ సేనా రాష్ట్ర అధ్యక్షులు బాణోతు కిరణ్, గోర్ సిక్వాడి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కున్సోత్ హట్య నాయక్, ఎస్బిఐ ఏజీఎం శంకర్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ తేజావత్ బాలాజీ నాయక్ , కో-ఆపరేటివ్ యాకుబ్ నాయక్, తెలుగు పీఠాధిపతి భూక్యా బాబురావు, మానవ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు బాధావత్ రాజు నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వివిఎన్. నాయక్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్ దంపతులను సన్మానిస్తున్న గోర్ బంజారా నాయకులు

దోపిడీ బయటపడుతుందనే కోర్టుకు

- సభను, ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు
- అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

అక్షర దర్బార్, హైదరాబాద్: విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాల విషయంలో సుప్రీం కోర్టు తీర్పును కూడా వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని.. కమిషన్ ను రద్దు చేయాలని కోరుతూ కోర్టుకు వెళ్లారని.. అందుకు చైర్మన్ వైఖరిని కారణంగా చూపారని బీఆర్ఎస్ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. కమిషన్ రద్దు చేయడం కుదరదని.. చైర్మన్ పై అభ్యంతరం ఉంటే మార్చాలని కోర్టు స్పష్టంగా చెప్పిందని, కోర్టు కేసీఆర్ అభ్యర్థనను తిరస్కరించిందని రేవంత్ అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై మాట్లాడిన రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ జైలుకు వెళ్లాల్సి వస్తుందనే బీఆర్ఎస్ నేతలు కోర్టుకు వెళ్లారని అన్నారు. 2015లో భద్రాద్రి పవర్ ప్రాజెక్టును రూ.7,290 కోట్ల అంచనా వ్యయంతో మొదలు పెట్టారని.. 2017లో ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు.. కానీ అది 2022లో పూర్తి చేశారు.. ప్రాజెక్టు వ్యయం రూ.10,515 కోట్లకు పెంచారని.. భద్రాద్రి ద్వారా ఒక మెగావాట్ ఉత్పత్తికి రూ. 9 కోట్ల 73లక్షలు పడుతోందన్నారు. 25 వేల కోట్ల అంచనా వ్యయంతో యాదాద్రి ప్రాజెక్టు ప్రారంభించారన్నారు. 2020లోగా ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు.. కానీ 2024 వచ్చినా ప్రాజెక్టు పూర్తి కాలేదు.. కానీ అంచనా వ్యయం రూ.34,548కి పెరిగిందన్నారు. ఇది భవిష్యత్‌లో రూ.40వేల కోట్లకు పెరిగే అవకాశం ఉందన్నారు. దాదాపు 10 వేల కోట్లు యాదాద్రిలో అంచనాలు పెంచారు.. అవి ఎవరి జేబుల్లోకి వెళ్లాయని రేవంత్ ప్రశ్నించారు. ఎన్టీపీసీలో విద్యుత్ ఉత్పత్తికి కాంగ్రెస్ అనుమతించిందన్నారు. కావాలంటే రికార్డులు ముందు పెడతామన్నారు. 2015లో వాళ్లు చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు.. 2023లో కేంద్రం తీసుకొచ్చిన నిబంధనను సాకుగా చెబుతున్నారని అన్నారు. సభను, ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. అబద్దాలు చెబితే నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదన్నారు. విద్యుత్ పై మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని హితవు పలికారు.

టార్గెట్ సర్పంచ్..!

- రాజకీయాల వైపు యువత ఆసక్తి
- సామాజిక సేవా కార్యక్రమాలతో జనంతో మమేకం
- నోటిఫికేషన్ కోసం ఆత్రుతగా ఎదురు చూపులు
- గ్రామాభివృద్ధికి ఇదొక మంచి అవకాశంగా యువత ముందడుగు..

అక్షర దర్బార్, కేసముద్రం: ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని,పుట్టిన ఊరుకు ఉపకారం చేయాలని భావిస్తుంటారు కొందరు. గతంలో సర్పంచ్ పదవిలో ఎక్కువ మంది నలబై సంవత్సరాలకు పైబడిన వారు మాత్రమే ఉండేవారు. ఎవరైనా యువకులు పోటీ చేయాలని భావించినా ఇంకా నీకు సమయం ఉంది ఇప్పుడే వద్దు అనేవారు, కానీ ప్రస్తుతం ట్రెండు మారింది. గ్రామంలో సర్పంచ్ గిరి చేయాలని యువతతరం ఎంతో ఆసక్తి కనబరుస్తుంది. కేసముద్రం మండలంలోని చాలా గ్రామాల్లో యువత సర్పంచులుగా పదవుల్లో బాధ్యతలు చేపట్టారు. తాజాగా మరికొంత మంది యువత ఉప సర్పంచులుగా, వార్డ్ సభ్యులుగా ఉన్నారు. వీరు సైతం ఈ పదవిని అలంకరించేందుకు సిద్ధమవుతుండడం ప్రస్తుతం సర్పంచ్ పదవికి ప్రాధాన్యత సంతరించుకుంది. సర్పంచులుగా ఎన్నికైతే ఊరికి చేయాల్సిన అభివృద్ధిపై యువత ప్రచారం చేయడంతో జనం వారికే ఆకర్షితులవుతున్నారు. గ్రామ సర్పంచ్ పదవికి అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వ పథకాలతో పాటు,గ్రామంలో ఏ సమావేశం నిర్వహించిన ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు ఎవరు వచ్చిన మొదటగా సర్పంచులను సంప్రదిస్తుంటారు. సర్పంచ్ లేనిదే ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరగవు, సర్పంచే గ్రామానికి పెద్దదిక్కుగా ఉంటారు.ప్రస్తుతం యువత సైతం రాజకీయాల్లో రాణించాలని భావిస్తున్నారు.ఇందులో రాణించాలంటే మొదటగా సర్పంచ్ గా పోటీ చేసి గెలిస్తే మండల స్థాయిలో, తర్వాత జిల్లా స్థాయితో పాటు ఉన్నత పదవులను చేపట్టేందుకు అవకాశం ఉంటుందని అనుకుంటున్నారు.ఒకప్పుడు సర్పంచ్ పదవి అంటే యువత అంతగా ఆసక్తి చూపించేవారు కాదు,కానీ మారిన రాజకీయ పరిస్థితులు ప్రభుత్వం నుంచి దండిగా నిధులు వస్తుండటం వాటిని గ్రామ అభివృద్ధికి వినియోగిస్తూ అభివృద్ధి చేస్తే మంచి పేరు సంపాదించవచ్చని ఆలోచనతో అనేకమంది ఆసక్తి కనబరుస్తున్నారని తెలుస్తుంది. ఒక్కొక్కరు ఒక్కొక్క రీతిన ఆలోచన చేస్తూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన అభివృద్ధి పనులతో వారి గ్రామాలను స్వయంగా అభివృద్ధి చేస్తున్నారు. వీరిలో మిగతా యువతలలో ఈ పదవిపై ఉత్సాహం పెరిగేందుకు కారణం అవుతుంది.ఉమ్మడి కేసముద్రం మండలంలోని నలభై గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న యువత చాలా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ గ్రామస్తుల నోట్లో నాలుకగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.యువకులు గ్రామస్తుల మద్దతుతో రాజకీయాల్లోనూ రాణించేందుకు సంసిద్ధులవుతున్నారు.ఈ క్రమంలోనే తొలుత సర్పంచ్ కుర్చీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ముగిసిపోవడంతో యువత సర్పంచి పదవి నోటిఫికేషన్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.ఇప్పటినుంచే అనేకమంది పదవిపై కన్నేశారు.ఇప్పటికే గ్రామాల్లో తాము పోటీలో ఉంటామని పరోక్షంగా సంకేతాలు ఇస్తున్నారు.కొందరైతే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రచారాలు చేస్తూ సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో పాత రిజర్వేషన్లను కొనసాగిస్తామని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ సమావేశంలో తెలిపారు. దీంతో యువకుల్లో మరింత ఉత్సాహం పెరిగింది.

సమాజ సేవ వైపు యువత చూపు

ప్రజాస్వామ్యంలో అవినీతి లేని పరిపాలన యువతతోనే సాధ్యం...

రిజర్వేషన్లు అనుకూలిస్తే గ్రామాల్లోని యువత ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందాలని భావిస్తున్నారు.రాజకీయాలలోకి వచ్చి ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని నేటి యువత కోరుకుంటుంది.యువత తీసుకునే నిర్ణయాలతో జీవితాల్లో వెలుగులు తీసుకురావచ్చు. ముఖ్యంగా యువత గ్రామాల అభివృద్ధి చేయొచ్చు. ఉక్కు కండలు కలిగిన యువత దేన్నైనా సాధించగలరు.ప్రజాస్వామ్యంలో ప్రజలను పాలించేవారు అవినీతి లేని పరిపాలన నేటి యువతతోనే సాధ్యం అని గ్రామాల్లోని ప్రజలు భావిస్తున్నారు.

ప్రజాసేవే లక్ష్యంగా...

జూకంటి కుమారస్వామి, బేరువాడ గ్రామం

జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తమ గ్రామం నుంచి బరిలో ఉండబోతున్నట్లు తెలిపారు.ప్రజలు ఆలోచించి ఆశీర్వదించాలని కోరారు. ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వస్తున్నానని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే పారదర్శకంగా పనిచేసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా..

ప్రజా సేవకు సరైన వేదిక

తండా సంపత్, ఉప్పరపల్లి

ప్రజా సేవకు సరైన వేదిక సర్పంచ్ పదవే. గ్రామంలోని ప్రజలు విద్యావంతులకు మద్దతుగా నిలిచి ఆశీర్వదించాలి. సర్పంచ్ పదవి అనేది సామాజిక బాధ్యత. దాని ద్వారానే ప్రజలకు సేవ చేసే భాగ్యం లభిస్తుంది. గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ఇది ఒక మంచి అవకాశం.

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేత కుమారస్వామి

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి

అక్షర దర్బార్, పరకాల : బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వరంగల్ పార్లమెంటరీ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి హాజరై మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయమే తలమానికం, ప్రజలకు చేరువగా బీజేపీ పార్టీ పనిచేస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారీగా ఓట్ల శాతం పెరిగిందని, అందరూ కలిసి కట్టుగా పని చేసి రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, రాష్ట్ర నాయకులు దేవునూరు మేఘనాథ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్, పరకాల కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, జాతీయ కౌన్సిలర్ మేకల రాజు వీరు, పరకాల మండల అధ్యక్షుడు ముష్క దేవేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, జంగిలి రాజేందర్‌రావు, పరకాల ఎన్నీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్త రాజభద్రయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్,సంఘ పురుషోత్తం బూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జర్నలిస్టు సంఘం నాయకులు

జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కాళేశ్వరం పర్యటనలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కవరేజికి వచ్చిన ఓ జర్నలిస్ట్ పై చేసిన వ్యాఖ్యలను, దురుసుగా ప్రవర్తించిన తీరును ఖండిస్తున్నట్లు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కమిటీ పేర్కొంది. సోమవారం భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి జల్లి రమేష్, రాష్ట్ర నాయకులు పావుశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జగదీష్ రెడ్డి తన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో జర్నలిస్టుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో టీఎస్ జేయూ నాయకులు మారపెల్లి చంద్రమౌళి, కసుకుల దేవేందర్, సతీష్ పాల్గొన్నారు.

మోటె చిరంజీవికి గురుసేవారత్న అవార్డు

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో జగిత్యాలలోని మేదిని లలిత కళా క్షేత్రం తెలంగాణ బోనాల పండుగ సందర్భంగా గురుపూజోత్సవంలో భాగంగా వరంగల్ లోని కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన కవి, రచయిత, వ్యాఖ్యాత, గాయకులు, మదర్ ఫౌండేషన్ చైర్మన్, అధ్యాపకుడు మోటె చిరంజీవిని గురుసేవ రత్న అవార్డుతో మేదిని కళాక్షేత్రం అధ్యక్షులు భుజంగరావు, ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ.. వివిధ సామాజిక సేవా కార్యక్రమాలే కాకుండా అనేక మందికి ఆదర్శంగా నిలుస్తూ,ప్రతి సంవత్సరం ఎంతో మందికి ప్రతిభావంతులకు వివిధ అవార్డులు ఇస్తున్నటువంటి మోటె చిరంజీవి సేవలను గుర్తించి వారికి సన్మానించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

అవార్డు అందుకుంటున్న మోటె చిరంజీవి

31న చలో హైదరాబాద్

ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్

అక్షర దర్బార్, కేసముద్రం : సివిల్ సప్లై కార్మికుల సమస్యలపై ఈనెల 31న హైదరాబాద్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను కాలరాస్తోందని అన్నారు. సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31న జరిగే ధర్నాని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, వడ్డబోయిన లక్ష్మీనరసయ్య, శ్రీను, యాకయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అక్షర దర్బార్, మల్హర్ : ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు టీయూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం తాడిచర్లలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఉద్యమకారుల గుర్తింపు, 250 గజాల ఇంటి స్థలం, పింఛన్, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బూడిద సతీష్, ఉపాధ్యక్షులు చొప్పరి రాజు, జిల్లా అధ్యక్షురాలు గద్దం సమ్మక్క, టియూఎఫ్ రాష్ట్ర నాయకురాలు దుబాసి పార్వతి, నాయకులు జనగరి పద్మ, గుంటుకు వసంత, షేక్ చాంద్ పాషా, మీనుగు నాగయ్య, కోట నవీన్, బండారి శంకరయ్య, ఊట్నూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

జగదీశ్ రెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి

- జగదీశ్వర్ రెడ్డిపై హత్య, చోరీ కేసులున్నాయన్న వెంకట్ రెడ్డి
- నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానన్న జగదీశ్వర్ రెడ్డి
- నిరూపించకపోతే రాజీనామా చేస్తానన్న కోమటిరెడ్డి
- అసెంబ్లీలో ఇద్దరి మధ్య మాటల తూటాలు

అక్షర దర్బార్, హైదరాబాద్: అసెంబ్లీలో విద్యుత్ అంశంపై సోమవారం వాడివేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా నేతల మధ్య మాటల తూటాలు పేలాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిలు నువ్వానేనా అన్నట్లుగా ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకున్నారు. జగదీశ్వర్‌రెడ్డి గతంలో హత్య కేసులో నిందితుడంటూ కోమటిరెడ్డి ఆరోపించగా, మంత్రి చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటి నిరూపించినా సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి వెళ్లిపోతానంటూ జగదీశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. జగదీశ్వర్‌రెడ్డి గతంలో హత్య కేసులో నిందితుడంటూ మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. మదన్‌మోహన్‌రెడ్డి హత్య కేసులో ఆయన ఏ2గా ఉన్నారని, భిక్షం అనే వ్యక్తి హత్య కేసులో జగదీశ్వర్‌రెడ్డి, ఆయన తండ్రి ఏ6, ఏ7గా ఉన్నారని ఆరోపించారు. రామ్‌రెడ్డి హత్య కేసులో ఏ3 అని తీవ్ర ఆరోపణలు చేశారు. జగదీశ్వర్‌రెడ్డిని ఏడాది పాటు జిల్లా నుంచి బహిష్కరించారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెట్రోల్‌బంక్‌లో జరిగిన దొంగతనం కేసులో కూడా ఆయన నిందితుడని కొమటిరెడ్డి పేర్కొన్నారు.

ముక్కు నేలకు రాస్తా : జగదీష్ రెడ్డి

కోమటిరెడ్డి ఆరోపణలు తిప్పికొట్టిన జగదీశ్ రెడ్డి, తనపై ఒకటి కాదు మూడు హత్య కేసులు పెట్టారని, కాంగ్రెస్ పెట్టిన మూడు కేసుల్లో కోర్టులు తనను నిర్దోషిగా తేల్చిందని తెలిపారు. మంత్రి మాట్లాడిన ప్రతి అక్షరం రికార్డుల నుంచి తొలగించాలని సభాపతిని విజ్ఞప్తి చేశారు. కోమటిరెడ్డి చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటి నిరూపించినా సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి వెళ్లిపోతానని సవాల్ విసిరారు. రాజీనామా చేసిన తర్వాత మళ్లీ రాజకీయాల్లోకి రానని పేర్కొన్నారు. తనపై ఆరోపణలు నిరూపించకపోతే కోమటిరెడ్డి, సీఎం ఇద్దరు ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు.

నిరూపిస్తా : కోమటిరెడ్డి

జగదీశ్వర్‌రెడ్డి సవాల్ ను తాను స్వీకరిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. జగదీశ్వర్‌రెడ్డిపై చేసిన ఆరోపణలు నిరూపిస్తానన్నారు. ఒక వేళ ఆరోపణలు నిరూపించకపోతే తన పదవులకు రాజీనామా చేస్తానని కోమటిరెడ్డి స్పష్టం చేశారు.

అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు

అక్షర దర్బార్, హనుమకొండ: వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులను ఇవ్వను న్నట్లు హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తక్కువ దూరానికి పికప్, డ్రాప్ విధానంలో కూడా తక్కువ ఖర్చుతో బస్సులను కిరాయికి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. వివరాలకు 9959226049, 7382852344 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని డీఎం కోరారు.

డోలు వాయిద్యకారునికి గౌతమి బంగారు నంది అవార్డు

అక్షర దర్బార్, మహాదేవపూర్: పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో డోలు వాయిద్యకారునిగా పనిచే స్తున్న చిలుముల మహేష్ ఆదివారం జాతీయస్థాయి గౌతమి బంగారు నంది అవార్డు అందుకున్నారు. కళా రంగంలో డోలు వాయిద్యం, గాయకుల విశిష్ట సేవలను గుర్తించి విశ్వవిఖ్యాత ఆర్ట్స్ కల్చర్ అకాడమీ గౌతమేశ్వర గోసంరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదులోని త్యాగరాజ గాన సభ ఆడిటోరి యంలో సమితి చైర్మన్ ఆకుల విద్యాసాగర్ గురూజీ, ఎస్వీఆర్ డిజిటల్ చైర్మన్ డాక్టర్ ఎస్వీఆర్ వెంకటేష్, అవధానుల ప్రసాద్, ప్రముఖ నృత్యకారిణి ఉజ్వల మహిళ ఆయుర్వేద నిపుణులు దేవి ఉపాసకులు డాక్టర్ చీమల కోటేశ్వరి, సినీ పరిశ్రమ హంస గోల్డ్ మాన్ దుర్గం చిన్నయ్య, కవి, రచయిత భాస్కర్ శర్మ చేతులమీదుగా జాతీయ స్థాయి గౌతమి బంగారు నంది అవార్డును అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న చిలుముల మహేష్

బిరబిరా కృష్ణమ్మ..

- శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తిన అధికారులు
- సాగర్ కు 82 వేల 738 క్యూసెక్కుల నీరు విడుదల

అక్షరదర్బార్, శ్రీశైలం: ఎగువ నుంచి వస్తున్న భారీ వరదలతో.. శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుం డలా మారింది. దీంతో సోమవారం సాయంత్రం అధికారులు గేట్లు ఎత్తారు. పది అడుగుల మేర ఎత్తి 82 వేల క్యూసెక్కుల నీటిని సాగర్‌కు వది లారు. వరద ప్రవాహం భారీగా వస్తుండటంతో శ్రీశైలం ప్రాజెక్టు మూడు గేట్లను ఎత్తిన అధికా రులు, ఒక్కో గేటు నుంచి 27 వేల క్యూసెక్కు లను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 580 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 512.40 అడుగులుగా ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 135.78 టీఎంసీలుగా నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 4 లక్షల 67వేల 210 క్యూసెక్కులు. ప్రాజెక్ట్ 6, 7, 8 గేట్లను ఎత్తడం ద్వారా మొత్తంగా 82 వేల 738 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు.

ఎస్సీల అభివృద్ధికి నిధుల కేటాయింపుపై హర్షం

అక్షర్ దర్బార్, పరకాల : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ డెవలప్ మెంట్ కింద రూ.33 వేల 124 కోట్లు కేటాయించడంతో సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, మంత్రులకు నడికూడ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శనిగర పు సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, నాయకులు గోల్కొండ సదానందం, మలహల్ రావు, ఈర్ల చి న్ని, దుప్పటి సదానందం, కొడపాక రాజయ్య, శనిగరపు లిం గమూర్తి, శనిగరపు రమేష్, బొట్ల ప్రేమ్ సాగర్, బొల్లారం అనిల్ కు మార్, అప్పం కుమార్ స్వామి, పాడి వివేక్ పాల్గొన్నారు.

స్వీట్లు పంచిన నాయకులు

స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

అక్షర దర్బార్, పరకాల : దివ్యాంగులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిని స్మితా సబర్వాల్ పై దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఎన్పీఆర్డీ ఇండియా దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్ చేసింది. అమరధామంలో సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు సూదమ ల్ల ప్రశాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతి థిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావు, జిల్లా అధ్య క్షులు ప్రశాంత్ మాట్లాడుతూ.. స్మితా సబర్వాలు దివ్యాంగుల సమా జానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావే శంలో నడికూడ మండల అధ్యక్షులు గూడ కొమురయ్య, ప్రధాన కా ర్యదర్శి దొగ్గెల కుమారస్వామి, తిరుపతి, శిరీష పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న దివ్యాంగ హక్కుల సంఘం నాయకులు

అనుమానాస్పద వ్యక్తులను గోదావరి నది దాటించొద్దు

- కొత్తవారు కనబడితే సమాచారం అందించాలి
- మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా పోలీసుల తనిఖీలు
- ముకునూరులో కార్డన్ సర్చ్

అక్షర దర్బార్, మహాదేవపూర్: మావోయిస్టు వారోత్స వాలు జరుగుతున్న నేపథ్యంలో మహాదేవపూర్ సిఐ రామచంద్రర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా మహారాష్ట్ర చత్తీస్గడ్ గోదావరి పరివా హక గ్రామాల్లో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. మహారాష్ట్ర చత్తీస్గడ్ పరివా హక ప్రాంతమైన అటవీ మండలమైన పలిమేల మండలంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తు న్నారు. ఆయా గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎవరైనా కొత్తవారు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని అలాగే అనుమానితులను గోదావరి నది దాటించకూడ దని హెచ్చరిస్తున్నారు. పలిమెల మండలంలోని ముకు నూరు గుత్తి కోయగూడెంలో కార్డెన్ సర్చ్ నిర్వహించా రు. ఈ సందర్భంగా సిఐ రామచంద్రరావు మాట్లాడు తూ అనుమానితులు అనబడిన గ్రామంలోకి కొత్తవారు వచ్చిన వెంటనే సమాచారం అందించాలని, మావోయి స్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, మావోయిస్టులు చేసే దుశ్చర్యల గురించి గుత్తి కో యలకు వివరించారు. మావోయిస్టులకు ఆశ్రమం ఇ వ్వడం సహాయం చేయడం చట్టరీత్యా నేరమని వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిఐ వెంట పలిమేల ఎస్సై తమాషా రెడ్డితో పాటు పోలీసులు పాల్గొన్నారు.

గుత్తి కోయలతో మాట్లాడుతున్న సిఐ, ఎస్సై

వెహికల్ ట్రాన్స్ పోర్ట్ పేరుతో చోరీలు

- అంతర్రాష్ట్ర ముఠాలోని ఒకరి అరెస్టు
- రెండు కార్లు స్వాధీనం
- వెల్లడించిన మట్టేవాడ ఇన్ స్పెక్టర్

వివరాలు వెల్లడిస్తున్న మట్టెవాడ ఇన్ స్పెక్టర్ గోపీ

అక్షర దర్బార్, వరంగల్: వెహికల్ ట్రాన్స్ పోర్టు పేరుతో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాలోని ఒకరిని వరంగల్ మట్టేవాడ పోలీసులు పట్టుకున్నారు. అరెస్ట్ అయిన నిందితుడి నుంచి రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. మట్టేవాడ ఇన్ స్పెక్టర్ టి గోపి కథనం ప్రకారం.. రెండేళ్ల నుంచి ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాకు చెందిన కృష్ణ కాంత్ సక్సేన రాజస్థాన్ రాష్ట్రంలోని పాళీ ప్రాంతానికి చెందిన అనిల్ సోమాకి, వికాస్ లు కలిసి వివిధ ప్రాంతాల్లో గల ట్రాన్స్ పోర్ట్, పార్సెల్ సర్వీస్ నిర్వాహకుల వద్ద కస్టమర్ వెహికల్ ట్రాన్స్ పోర్ట్ చేయడానికి డ్రైవర్ లుగా పనిచేస్తున్నారు. దూర ప్రాంతాలకు కారును ట్రాన్స్ పోర్టు చేయడానికి ట్రాన్స్ పోర్ట్, పార్సెల్ సర్వీస్ నిర్వాహకులు వాహనాన్ని సదరు వ్యక్తులకు ఇచ్చినప్పుడు ఈ ముగ్గురు కలిసి వాహనం నంబర్ ప్లేటును మార్చి ఇతరులకు అనుమానం రాకుండా ట్రాన్స్ పోర్ట్ వెహికల్ లో వరంగల్, హైదరాబాద్, బెంగుళూరు ప్రాంతాల్లో దొంగతనాలు చేశారు. ఈ క్రమంలో గత జూన్ 22న మహారాష్ట్రలోని గోండియా జిల్లాకు చెందిన వికాస్ అనే వ్యక్తి ఎకో స్పోర్ట్ కారును జైపూర్ లో గల రిలీఫ్ రీ లోకేషన్ పార్సెల్ సర్వీస్ నిర్వాహకుల నుంచి మహారాష్ట్రలోని గోండియాలో డెలివరీ కోసం తీసుకున్నారు. ఈ వాహనంలో జూన్ 24న వరంగల్ కు వచ్చిన ముగ్గురు వ్యక్తులు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఇక్కడ హంటర్ రోడ్ లో గల ఓస్వాల్ ఎలక్ట్రికల్ షాప్ నుంచి సుమారు రూ.2 లక్షల విలువగల ఫినోలెక్స్ ఎలక్ట్రికల్ వైరును దొంగిలించారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మట్టెవాడ పోలీసులు సీసీ కెమెరాలు, టెక్నికల్ ఎవిడెన్స్ సహాయంతో సోమవారం ఆగ్రాకు చెందిన కృష్ణకాంత్ సక్సేనను అరెస్టు చేశారు. అతడి వద్ద నేరం చేయడానికి ఉపయోగించిన రెండు కార్ల(ఎకో స్పోర్ట్, మారుతి రిడ్జ్) ను స్వాధీనం చేసుకున్నట్లు గోపి ప్రకటించారు. ఈ కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై నవీన్ కుమార్, సిబ్బంది అలీ, విజయ్, రాజు, తిరుపతి, నాగేశ్వరరావు, ఐటీ కోర్ టీం సల్మాన్ ను వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్టెవాడ ఇన్ స్పెక్టర్ గోపి అభినందించారు.

చైనాతో సమస్యలను పరిష్కరించుకుంటాం

మూడో దేశం ప్రమేయం కోరుకోవడం లేదు

జపాన్ పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

అక్షర దర్బార్, టోక్యో : భారత్ ‍చైనా మధ్య సంబంధాలు మెరుగ్గా లేవని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. అయితే, ఈ సమస్యను తామే పరిష్కరించుకోగలమని, ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదని వెల్లడిరచారు. క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల స్థాయి సదస్సు నిమిత్తం జపాన్ పర్యటనలో ఉన్న ఆయన.. టోక్యోలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా చైనాతో సరిహద్దు వివాదం అంశాన్ని ప్రస్తావించారు. అవును మాకు సమస్య ఉంది. ఇది మా దేశాల మధ్య వివాదం. దీన్ని చర్చించుకుని పరిష్కారం కనుగొనడం మా ఇద్దరి బాధ్యత. భారత్, చైనా రెండు పెద్ద దేశాలు. మా మధ్య సంబంధాలు.. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలపై ఏదో ఒక రకంగా ప్రభావం చూపుతాయి. అందువల్ల ఇతర దేశాలు ఈ అంశంపై ఆసక్తి చూపడం సహజమే. అయితే దీని పరిష్కారానికి ఇతర దేశాల వైపు చూడట్లేదు. ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదని జైశంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో తన భేటీని జైశంకర్ గుర్తుచేసుకున్నారు. సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ పక్రియను పూర్తి చేయడంతో పాటు ప్రతిష్టంభన తొలగించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసేందుకు అంగీకారం తెలిపినట్లు చెప్పారు. సరిహద్దుల్లో శాంతి స్థాపన జరిగే వరకు చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావని పునరుద్ఘాటించారు.

డెంగీతో బాలుడు మృతి



అక్షర దర్బార్,చెన్నారావుపేట : డెంగీ జ్వరంతో బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని బోడ మాణిక్యం తండాలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఇదే తండాకు చెందిన భూక్య మోహన్–ఉమ దంపతుల కుమారుడు జీవన్ (13) గత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం ఇంటికి తీసుకొని వచ్చారు. జ్వరం తగ్గకపోవడంతో మళ్లీ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని హనుమకొండకు తీసుకువెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. ఒక్కగానొక్క కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

మొక్కను నాటిన సీఎండీ బలరాం

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. సోమవారం తన పుట్టిన రోజును పురస్కరించుకొని సింగరేణి భవన్ ఆవరణలో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యోగులు కూడా తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించడాన్ని యజ్ఞంగా స్వీకరించాలని కోరారు.

వివరాలు వెల్లడిస్తున్న భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు

గంజాయి విక్రయదారుల అరెస్టు

- 3 కిలోల గంజాయి పట్టివేత
- గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు
- భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి గంజాయి తో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను సోమవారము భూపాలపల్లిలో అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ వద్ద గల కూరగాయల సంతలో గంజాయి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై డి సుధాకర్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్కడ ముగ్గురు వ్యక్తులు 1) భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశీంపల్లి గ్రామానికి చెందిన దేవర కిషోర్ , 2) హుజురాబాద్ మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన అరవింద్ , 3) భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశీంపల్లి గ్రామానికి చెందిన మోకిడి అజయ్ అను ముగ్గురు వ్యక్తులు గంజాయితో యుక్తంగా దొరికారని తెలిపారు పట్టుబడిన గంజాయిని తూకం వేయగా 3 కిలోల 335 గ్రాములుగా ఉందని దీని విలువ మార్కెట్ ధర ప్రకారం సుమారు 83,375 రూపాయలు ఉంటుందని, పై ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు తెలిపారు